

గొల్లకురుమల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న మంత్రి ఎర్రబెల్లి



పాలకుర్తిలోని గుడివాడ చౌరస్తా నుంచి ర్యాలీగా వస్తున్న గొల్లకురుమలు

# మోసకారి కాంగ్రెస్..

- బీఆర్ఎస్ పాలనలోనే సంక్షేమ పథకాలు
- గొల్ల కురుమలకు సబ్సిడీపై జీవాలు పంపిణీ
- బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి
- గొల్లకురుమల ఆత్మీయ సమ్మేళనంలో పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి

పాలకుర్తి రూరల్, నవంబర్ 15: సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఉద్యమ నేత, సీఎం కేసీఆర్ అని బీఆర్ఎస్ పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. పేదలకు సంక్షేమ ఫలాలు అందుతుండడంతో దీనిని ఓర్వలేని కాంగ్రెస్ నేతలు ప్రజలకు మాయమాటలు చెబుతూ మోసం చేస్తున్నారని తెలిపారు. బుధవారం పాలకుర్తిలోని బషారత్ గార్డెన్‌లో గొల్ల కురుమల నియోజకవర్గ స్థాయి ఆత్మీయ సమ్మేళనం జరిగింది. తొలుత నియోజకవర్గంలోని గొల్లకురుమలు స్థానిక గుడివాడ చౌరస్తా నుంచి రాజీవ్ చౌరస్తా వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఒగ్గు డోలు విన్యాసాలు, బోనాలు, శివసత్తుల పూనకాలతో ఊరేగింపు చేశారు. అనంతరం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బక్క నాగరాజు, వర్రె ఎల్లయ్య యాదవ్ అధ్యక్షతన ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లికి మేకపిల్ల, గొంగడిని గొల్ల కురుమలు బహుకరించారు. అనంతరం మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ ఓటు అనే వజ్రాయుధాన్ని ఆలోచించి వేయాలని సూచించారు. ఎన్నికలొచ్చాయని గందరగోళానికి గురికావొద్దన్నారు. ప్రజల కోసం పని చేసే నాయకులకు మాత్రమే ఓటు వేయాలన్నారు. 60 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో గొల్లకురుమలకు అన్యాయం జరిగిందన్నారు. కాంగ్రెస్ నేతలు దోచుకోవడమే తప్ప పేదల గురించి ఆలోచించలేదన్నారు. పోరాడి సాధించుకున్న రాష్ట్రంలో గొల్ల కురుమలకు అండగా నిలిచింది సీఎం కేసీఆర్ మాత్రమేనన్నారు.

### పాలకుర్తి నియోజకవర్గంలో అత్యధిక గొర్రెల యూనిట్ల పంపిణీ..

గొల్లకురుమల ఆర్థికాభివృద్ధికి సీఎం కేసీఆర్ సబ్సిడీపై గొర్రెల యూనిట్లను అందించారని, వీటిలో పాలకుర్తి నియోజకవర్గంలో అత్యధికులకు అందించామని మంత్రి ఎర్రబెల్లి తెలిపారు. దేశంలో ఎక్కడాలేని విధంగా సంక్షేమ పథకాలను రాష్ట్రంలో అమలు చేస్తున్నట్లు వివరించారు. వ్యవసాయానికి నిరంతరం ఉచిత విద్యుత్, రైతుబంధు రైతుబీమా, ఆసరా, కల్యాణలక్ష్మి పథకాలు పేదలకు ఎంతగానో మేలు చేస్తున్నాయని వివరించారు. ఇలాంటి సంక్షేమ పథకాలను కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఎందుకు అమలు చేయడం లేదని ఆయన ప్రశ్నించారు. మూడు పంటలు కావాల్నా.. మూడు గంటల కరెంట్ కావాలా రైతులు ఆలోచించాలన్నారు. టీ-పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి బ్రోకర్ మాటలు మాట్లాడుతున్నాడని ధ్వజమెత్తారు. 10హెచ్‌పీ మోటార్ పెట్టి మూడు గంటల కరెంట్ ఇస్తామని రేవంత్ రెడ్డి చెప్పడం చూస్తే కరెంట్‌పై అతడికి అవగాహన లేదని తెలుస్తున్నదన్నారు. గొల్లకురుమలు ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని, తనను మరోసారి ఆశీర్వదించాలని ఎర్రబెల్లి కోరారు. మళ్లీ అధికారంలోకి రాగానే నామినేటెడ్, పార్టీ పదవుల్లో గొల్లకురుమలకు ప్రాధాన్యం ఇస్తామని హామీ ఇచ్చారు. ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్టు చైర్ పర్సన్ ఎర్రబెల్లి ఉషా దయాకర్‌రావు మాట్లాడుతూ ప్రజల మనిషి దయన్నకు పట్టం కట్టాలన్నారు. నీతి, నిజాయితీకి మధ్య జరుగుతున్న ఎన్నికలన్నారు. కారు గుర్తుకు ఓటేసి ఎర్రబెల్లికి అత్యధిక మెజార్టీ అందించాలన్నారు. ఎన్నారై ఎర్రంరెడ్డి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ అభ్యర్థి యశస్వినిరెడ్డి, ఝాన్సీరెడ్డి ఇద్దరూ తోడు దొంగలన్నారు. వారికి పాలకుర్తికి ఎలాంటి సంబంధం లేదన్నారు. యశస్వినిరెడ్డి అమెరికా కోడలన్నారు. ఈ ఎన్నికల్లో మంత్రి ఎర్రబెల్లికి పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గొల్లకురుమ సంఘం నాయకులు పండుగ నారాయణ, చిలువేరు పెంటయ్య, బొమ్మరబోయిన నాగరాజు, మాజీ కల్నల్ ప్రముఖ వైద్యుడు మాచర్ల భిక్షపతి, సలేంద్ర సోమన్న, బెల్లి యుగేందర్, సలేంద్ర శ్రీనివాస్, జిట్టబోయిన రమేశ్, నిమ్మల అనిల్, బెల్లి లింగన్న, కత్తుల భిక్షపతి, పండుగ ఈదయ్య, నీలారపు వెంకన్న, సుడిగెల హనుమంతు, కాసాని ఎర్రయ్య, తాటిపెల్లి మహేశ్, మేకల సంపత్‌యాదవ్, దూదిమెట్ల సోనాబాబు, మేకల రమేశ్, బండి రాజాబాబు, చిన్నాల లక్ష్మీనారాయణ, రాసాల సమ్మయ్య, చిలువేరు సంపత్, వల్లపు మల్లయ్య, బత్తిని యాకయ్య, ఎన్నకూస యాకయ్య, బొమ్మరబోయిన రాజేందర్, రాసాల మధు, వెల్పుల భాస్కర్ పాల్గొన్నారు.

### జానపద కళాకారుల ఆట పాటలు..

గొల్ల కురుమల ఆత్మీయ సమ్మేళనలో జానపద కళాకారులు రేలారే గంగ, కనకవ్వ, ఒగ్గు రవి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. వారు తమ ఆటపాటలతో అలరించారు.



ఆంధ్రా తండాలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న కడియం శ్రీహరి

# గ్రామాల అభివృద్ధే ధ్యేయం

- ప్రజలకు సేవలందించేందుకు అవకాశమివ్వండి
- ఓటుతో అవినీతి కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పాలి
- బీఆర్ఎస్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి
- స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి

రఘునాథపల్లి, నవంబర్ 15: నియోజకవర్గం ప్రజలు ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా సేవలందిస్తానని బీఆర్ఎస్ స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి అన్నారు. మండలంలోని యాపలగడ్డతండా, కుసుంబాయితండా, మంగళిబండతండా, పొట్టిగుబ్బడితండా, ఆంధ్రాతండా, గిద్దెబండతండా, అయ్యవారిగూడెం, కుర్చపల్లి, కోమల్ల గ్రామాల్లో బుధవారం బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. 30 సంవత్సరాలుగా రాజకీయాల్లో ఉన్నానని, ఏ పదవిలో ఉన్నా ప్రజల సంక్షేమం, అభివృద్ధి ఎజెండాగా పనిచేస్తున్నానని వివరించారు. తానెప్పుడూ భూకబ్జాలకు పాల్పడలేదని, తనపై ఎలాంటి కేసులు లేవన్నారు. 1994 నుంచి 2014 వరకు తాను ఎమ్మెల్యేగా, మంత్రిగా సేవలందించినప్పుడు లింగాలఘనపురం, రఘునాథపల్లి మండలాలను అభివృద్ధి చేసే అవకాశం తనకు లభించలేదన్నారు. నాడు ఈ రెండు మండలాలు జనగామ నియోజకవర్గంలో ఉండేవన్నారు. సీఎం కేసీఆర్ పాలనలోనే పల్లెలు, తండాలు జీపీలుగా మారి అభివృద్ధి చెందుతున్నాయని తెలిపారు. నూతన జీపీల భవనాలకు ఎమ్మెల్సీ నిధుల నుంచి నిధులు కేటాయించానని గుర్తు చేశారు.

### అవినీతి కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పాలి..

బీఆర్ఎస్ పాలనపై ఆరోపణలు చేస్తున్న కాంగ్రెస్ నేతలకు ఈ ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలని కడియం శ్రీహరి ప్రజలను కోరారు. వ్యవసాయానికి నిరంతర ఉచిత ఇస్తున్న సీఎం కేసీఆర్ రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ మన రాష్ట్రానికి వచ్చి కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతూ వారి రాష్ట్రంలో వ్యవసాయానికి కేవలం 5 గంటలు కరెంట్ ఇస్తున్నామని ప్రకటించారని, కాంగ్రెస్‌ను నమ్మితే రైతులు గోసపడాల్సి వస్తుందన్నారు. జడ్పీటీసీ బొల్లం అజయ్, మండలాధ్యక్షుడు రమేశ్‌యాదవ్ పాల్గొన్నారు.

# ముగిసిన నేతకాని బతుకమ్మ ఉత్సవాలు

- మూడు రోజుల పాటు వైభవంగా సంబురాలు
- పాల్గొన్న ఎమ్మెల్యే అరూరి రమేశ్

హసన్‌పర్తి, నవంబర్ 15 : దీపావళి పండుగను పురస్కరించుకొని మండలంలోని సీతంపేటలో నేతకాని కులస్తులు మూడు రోజుల పాటు నిర్వహించిన ప్రత్యేక బతుకమ్మ వేడుకలు బుధవారంతో ముగిశాయి. పురుషులు, మహిళలు బతుకమ్మలతో రెండు కిలోమీటర్ల మేర ర్యాలీ తీశారు. తర్వాత బతుకమ్మ ఆడారు. వేడుకలకు వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేశ్ హాజరై మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దీపావళి రోజు నేతకాని కులస్తులు ప్రత్యేకంగా బతుకమ్మ ఆడడం వినూత్న సంప్రదాయమన్నారు. నేతగాని కులస్తులకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బతుకమ్మలను చెరువులో నిమజ్జనం చేశారు. ఇంటి నుంచి తెచ్చిన పిండి వంటలను ఒకరికొకరు ఇచ్చి పుచ్చుకున్నారు. వేడుకలను తిలకించడానికి చుట్టుపక్కల గ్రామాలతో పాటు వివిధ రాష్ట్రాల నుంచి ప్రజలు సీతంపేటకు తరలివచ్చారు. ఈ వేడుకల నిర్వహణకు బతుకమ్మ విగ్రహం వద్ద విద్యుత్ దీపాలు ఏర్పాటు చేసిన సర్పంచ్ జనగాం శరత్, వార్డు సభ్యులు, గ్రామ పంచాయతీ సిబ్బందికి ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.



సీతంపేటలో మహిళలతో కలిసి బతుకమ్మ ఆడుతున్న ఎమ్మెల్యే అరూరి



బతుకమ్మలతో తరలివస్తున్న సీతంపేట గ్రామ మహిళలు

# బీఆర్ఎస్‌తోనే అందరికీ న్యాయం

- కాంగ్రెస్‌కు ఓటు వేసి ఆగం కావద్దు
- రైతుల గోస తీర్చిన బీఆర్ఎస్‌ను గెలిపించండి
- పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి
- గీసుగొండ మండలంలో ఎన్నికల ప్రచారం

గీసుగొండ, నవంబర్ 15 : కాంగ్రెస్‌కు ఓటు వేసి ఆగం కావొద్దని, మూడు గంటల కరెంటు ఇచ్చే కాంగ్రెస్ పార్టీ కావాల్నా 24 గంటల కరెంటు ఇచ్చే బీఆర్ఎస్ పార్టీ కావాల్నా ప్రజలు ఆలోచించాలని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని చంద్రయ్యపల్లి, మనుగొండ, రాంపూరం, గంగదేవిపల్లి, మరియపురం, ఊకల్, కోనాయిమాకుల, గీసుగొండ గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్, బీజేపీల నుంచి కొత్త వ్యక్తులు పరకాలకు వచ్చి పోటీ చేస్తున్నారని వారిని నమ్మి ఆగం కావొద్దని అయన కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కరెంటు ఇవ్వక పంటలు పండక రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని గుర్తు చేశారు. మళ్లీ గ్రామాల్లో వలసలు మొదలవుతాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పల్లెలు ఇప్పుడిప్పుడే పచ్చబడ్డాయని, కాంగ్రెస్‌కు ఓటు వేసి బతుకులను నాశనం చేసుకోవద్దని కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మళ్లీ ఆశీర్వదిస్తే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని తెలిపారు. కర్ణాటక ప్రజలను మోసం చేసి కాంగ్రెస్ పార్టీ అక్కడ అధికారంలోకి వచ్చిందన్నారు. కర్ణాటకలో 5 గంటల కరెంటు ఇస్తున్నామని ఆ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి స్వయంగా చెబుతున్నాడని, ప్రజల కోసం పనిచేస్తున్న బీఆర్ఎస్‌ను గెలిపించుకోవాలన్నారు. కాంగ్రెస్ నాయకులు సోషల్ మీడియాలో కాంగ్రెస్ గెలుస్తుందని అపోహలు సృష్టిస్తున్నారని, వాటిని నమ్మొద్దని కోరారు. కాంగ్రెస్ పార్టీకి ఓట్లు అడిగే నైతిక హక్కు లేదన్నారు. పరకాలలో బీజేపీ పార్టీకి దిక్కులేదన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ రైతులను మోసం చేసిందన్నారు. పరకాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని తెలిపారు. గీసుగొండకు కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కు తీసుకొచ్చానని తెలిపారు. ప్రజల కోసం నేను పనిచేస్తానని, తనకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ పోలీసు ధర్మారావు, మండలాధ్యక్షుడు వీరగోని రాజ్‌కుమార్, వైస్ ఎంపీపీ రడం శ్రావ్యాభరత్, సర్పంచ్‌లు నమిండ్ల రమ, గాజర్ల గోపి, గోనె మల్లారెడ్డి, అల్లం బాలిరెడ్డి, మొగసాని నాగదేవత, డోలి రాధ-చిన్ని, దౌడు బాబు, ఎంపీటీసీలు కంబాల రజిత, బేతినేని వీరారావు, మండల కార్యదర్శి చల్లా వేణుగోపాల్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ రడం శ్రీధర్, నాయకులు జూలూరి లెనిన్, శ్రీనివాస్, జక్కు మురళి, బాలకిశోర్ రెడ్డి, రాంబాబు, అశోక్, సదానందం, గజ్జి రవి, రమేశ్, రాజయ్య, నర్సింగరావు, మోహన్, ధనుంజయ్, అశోక్, సంపత్, కొంగర చంద్రమౌళి, డోలి రమేశ్, కోటా ఆనందం, సునీల్, రాజు, దళిత బంధు సమితి చైర్మన్ కోటా ప్రమోద్, యూత్ మండలాధ్యక్షుడు శ్రీకాంత్, సర్పంచ్‌లు పూంద్రు జైపాల్‌రెడ్డి, అంకతి నాగేశ్వర్‌రావు, బోడకుంట్ల ప్రకాశ్, అనిల్ పాల్గొన్నారు.



రాంపురంలో ప్రచారానికి వస్తున్న ఎమ్మెల్యే చల్లాకు బతుకమ్మ, బోనాలతో స్వాగతం పలుకుతున్న మహిళలు